# పోలీస్ శాఖలో ఏటా 6,500 ఉద్యోగాల భర్తీ




మన ప్రభుత్వంలో శాంతి భద్రతలు అనేది టాప్‌మోస్ట్ ప్రయారిటీ. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు లేదు. హింసకు కారకులైన వారిని ఏమాత్రం ఉపేక్షించొద్దు. ప్రత్యేకించి మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధుల రక్షణ.. మొత్తం మీద పౌరులందరి రక్షణ, భద్రత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దు.

బడుగు, బలహీన వర్గాల వారి మీద కుల పరమైన దాడులు, హింస జరుగుతుంటే వాటికి కారకులైన వారిని చట్టం ముందు నిలబెట్టండి. తీవ్రవాదాన్ని, అసాంఘిక శక్తులను, సంఘ విద్రోహ కార్యకలాపాలను అణిచి వేయండి. ఈ విషయంలో పెద్ద, చిన్న అంటూ చూడొద్దని గతంలోనే చెప్పాను. మరో సారి కూడా స్పష్టం చేస్తున్నా.

– సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

## నాలుగేళ్ల పాటు నియామకాలు

### పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- మహిళలు, పిల్లలు, వృద్ధుల రక్షణ, శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత
- బడుగు, బలహీన వర్గాలపై కుల పరమైన దాడులను ఉపేక్షించొద్దు
- మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా దిశ బిల్లు, పోలీసు స్టేషన్లు

సాక్షి, అమరావతి: పోలీసు శాఖలో నాలుగేళ్ల పాటు ప్రతి ఏటా 6,500 ఉద్యోగాలను భర్తీ చేస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. పోలీసు సంక్షేమ నిధికి మూడేళ్లుగా ఇవ్వాల్సిన నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా బుధవారం విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పోలీసు అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసులపై ముద్రించిన 'అమరులు వారు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'పోలీసు అమర వీరుల కుటుంబాలకు సంపూర్ణ న్యాయం చేస్తామని మాట ఇస్తున్నా. అమరులైన ప్రతి ఒక్కరి